


స్కూలు పనిపాట్లు సర్దుకుని నేను పార్కుకి వెళ్ళడం కొంచెం అలవ్యమయింది. నాకోసమే నిరీక్షిస్తూ వ్నట్టు వమ్న చూడగానే అంత గొంతుకతో గాండ్రించాడు గోవిందరావు.

'ఏమి ప్వామిజీ! యింత టాషం! ఏం కధ? గంట ఆలస్యంగా వచ్చావు.

"ఔను ఇవాళ కొంచెం ఆలస్యంగానే వచ్చారు బాబు" అని కాస్త నింపాదిగా అన్నారు శర్మగారు.

"కొంచెమేమిటి గంటా .... కొంచెమంటే నీ లెక్కలో ఎంతో చెప్పు అని వెటకారంగా అన్నాడు గోవిందరావు శర్మగారిని చూసి.

"సరే బాగా ఆలస్యమయింది. దానికేం పనీపాటూ వున్నప్పుడు వాటిని సర్దుకుని రావద్దూ? అన్నాను నేను కూర్చుంటూ.

"ఇంతకీ నువ్వే పనులున్న ప్రయోజకుడవు. మేము ఏపనీ లేని గుండాభాయి జట్టున్నా...అన్నాడు గోవిందరావు.

"నేనలా అన్నానా? నిత్యకృత్యము కన్న యీనాడు కాస్త ఎక్కువ అయింది చాకిరీ."

'ఏమిటో అది! మీ హెడ్మిస్ట్రెస్‌గారి పిల్లి పిల్లలు పెట్టిందా?' అన్నాడునవ్వుతూ ఆయన.

"పిల్లలు పెట్టాలంటే హెడ్మిస్ట్రెస్ గారి పిల్లే పెట్టాలా? ఇంతకీ పిల్లిపిల్లలు పెట్టితే నేనుండాలా?"

"ఏమో...సరేగాని దగ్గరగారావయ్యా.

"డబ్బులేమైనా కావాలా? అంత ఆప్యాయంగా పిలుస్తున్నావు" అన్నాడు నవ్వుతూ ప్రకాశరావు.

"స్వామిని నే నెప్పుడూ దగ్గరగా వుండాలనే కోరుకుంటాను. నీవెత్తిగుణం చూపుకున్నావు ప్రకాశం.

"అదికాదురా అల్లాటప్పా! సిగరెట్లకి చిల్లరడబ్బులేమైనా కావాలేమో అని అలా అన్నాను.

"ఏడిశావు నీ ముష్టి బతుక్కినన్ను అనవద్దూ" నవ్వాడు గోవిందం.

"ఔనౌను నువ్వు ధనానికి రెండో కుబేరుడివి. దాతృత్వానికి మారట కర్ణుడివిన్నీ, నాది ముష్టి బతుకున్నూ — అని నవ్వాడు ప్రకాశరావు కూడా.

"అక్కడికి సల్లాపాలూ, సరసాలూ ఆపండి. అని శర్మగారు ఆజ్ఞాపించినట్టు రవంత కఠిన స్వరంతో అన్నారు. అంతే చుట్టూవున్న ప్రకృతి గుప్‌చుప్!!....

నన్ను చూసి అన్నారు శర్మగారు.

"బాబూ! మన గోవిందం ఒక చిన్న కథ రాసాడట మీరు వచ్చాక చదువుతానన్నాడు." (గోవిందరావుని చూసి) చదవ్వోయ్—

అంతవరకూ నోటిమీద మూతగా వుంచిన కుడిచేతిని తీసి "నీ అమ్మకడుపు చల్లగా! శర్మాజీ చదవవచ్చా?'

"ఇప్పుడు చెప్పినది నీకుకాదా?"

"నీ చిత్తం, నా భాగ్యం" ... సభ్యులారా! సభ్య సోదరులారా! సావధానంగా చిత్తగించండి....

* * *

దీపావళి దీవన- కథ పేరు—

ద్వారకా నగరం అంతే సందు సందులలో కూడా గోడలమీద ఎక్కడచూచినా సత్యభామా విజయ గాధల బొమ్మలే. గరుడవాహనముపైద కుడికాలు వెనుకకూ ఎడమకాలు ముందుకి వుంచి ఠీవిగానిల్చుని చెవి కొనవరకూ ఆకర్ణించిన వింటినుండి బాణం విడుస్తూన్న భామ. శ్రీకృష్ణుణ్ణి చిద్విలాసంగా చూస్తూ చిరునవ్వులు చిందిస్తూన్న ముగ్ధముఖ చంద్రబింబ ప్రతిబింబం .... పగవాణ్ణి కొరికి పారేస్తాను చూడు. నీ రక్తం తాగుతాను. రాక్షసుడా? నీ పేగులు తీసి పైటగా వేసుకుంటాను చూడు దుష్టుడా? నీ చర్మముతో చెప్పులు కుట్టించుకుంటానురా నీచుడా? అని అనిపించే భావాలు శరపరం పరలుగా కళ్ళలోంచి వెలువడుతూవుంటే పళ్ళు బిగించి నరకుణ్ని ఒక్కగుక్కలో గుటుక్కున మింగివేస్తుందా అని అనిపించే ఆ వీరనారీమణి చిత్రాలు .... ఇలా రకరకాల పోజులలో వున్నాయి సత్యభామబొమ్మలు.

పూరంతా ఒకటేగోల ఢాం ఢామ్మని పేలేపేలుడు గాయల చప్పుళ్ళు, ఛీదేస్తూన్న చిచింద్రీలు. వెర్రెత్తినట్టు జర్రున దూసుపోయే విష్ణుచక్రాలూ, తారామణుల శిరోమణులపై శివం పట్టినట్టు కదుం తొక్కినట్టు ఒరసుకుపోయే తారాజువ్వలూ, చిటపటలాడే చిటపటలు, కోండ్రటికం పెట్టే అత్తగారు పళ్ళు కొరికినట్టు పటపటలాడే కేపులూ, తొప్పున ఎగిరి చప్పున చల్లారే చిచ్చుబుడ్లు, నవనాగరక తతో నవనప లాడుతూ ఒంటిపేకనడుంతో జవజవలాడేట్టు నడుస్తూండే నవలామణిలాగా నిటారుగా వెలిగే వెలుతురు తివ్వలూ.... ఒకటేమిటి.

ఏయింట చూసినా ముస్తాబై వీధి గుమ్మములో నిల్చి కాకరపువ్వొత్తులు వెలిగిస్తూ రస్తా వెంబడిపోయే వారిని చూస్తూ చిరునవ్వుసింగారపు హారంగుతో పలకరించే పసివాళ్ళు. ముసలితాతలూ.... ద్వారక కలకలలాడుతూంది.

కొత్తా బాధలేదు. పాతబాకీ కట్టితేగాని పట్టుకోక యివ్వడనే రవ్వలేదు. భామామణి సత్యభామకు. శచీదేవి ఆనాడు ఆనాడంటే పారిజాతవృక్షం రెండోకంట పడకుండా తోట చూస్తామని వెళ్లి పెకలించి గరుత్మంతుడి రెక్కల్లో అంచక్కా దాచి ఎత్తుకొస్తూవుండగా తోట మాలీలు వెళ్లి శచీదేవితో చెప్పగా ఆమె నోటి విసురు భరించలేక ఇంద్రుడు యుద్ధానికి రాగా ఎదిరించి ముదరపాకంగా బాణాలతో జవాబిచ్చి ఓడించి వెనకకు పంపగా చేసేది లేక శచీదేవి మెచ్చి యిచ్చిన బహుమతి........క్షీరాబ్ధిపట్టు చీర........ కొత్త పద్ధతితో కట్టుకున్నది; అంటే పయ్యెద వీపుపై ఒక రెండు అంగుళాలకు మాత్రం రెపరెప లాడుతూ వుండేట్టు.... మలి రవిక తొడుక్కోక పోతే మరీ నాగరకత ముదిరిందే భామకి అని సవతులు అంటారని ఒక రవిక తొడుక్కుంది, ఒకే ఒక ఒంటి పేట హారం మెడలో వేసుకున్నది. కృష్ణుడు పక్కనే మెల్లమెల్లగా చెయ్యిపట్టుకుని నడుస్తూ వుండగా అడుగులో అడుగు వేసుకుంటూ అత్తగా రని పించుకొన్న. దేవకీదేవి మేడకి విచ్చేసింది. ఆ ముసలమ్మ ఒక కుర్చీలో కూర్చున్నది.

సరాసరి కృష్ణుడు, సత్యభామ వచ్చారు. దాసి ఒక పళ్లెరంనిండా రకరకాల పళ్లూ, మధుర పదార్థాలు పట్టుకొనివచ్చి దేవకమ్మ ముందుంచి వెనక్కి తప్పుకున్నది. ముందుగా కృష్ణుడువచ్చి వంగి తల్లికి

పాదాభివందనం చేసి పక్కని నిల్చు న్నాడు.

సత్యభామవచ్చి బలవంతంగా వంగింది ఆ కాస్త పైట జారిపోయింది. దేవకమ్మ పైటను వీపుమీద సర్దబోయింది.

అమ్మా! మరికాస్త పెద్దదిగా వేసుకో కూడదూ పైటకొంగు.

''ఏం ఇప్పుడేం తక్కువ వచ్చింది? అన్నది రొవరొవలాడుతూ సత్యభామ.

'ఏదీ కొంచెం దగ్గరగా రా చిన్నారి భామా! రైక తొడుక్కున్నా?

అయిదుగో తొడుక్కున్నా.'

'నీ చెయ్యి కనిపిస్తూందిగాని రైక చేతులు కనిపించలేదే.'

'రైక మరెలా వుండాలి?' మగాళ్ళ పాతకాలపు కోటు చేతులలాగా వుండాలా?'

'అదేమిటో తల్లీ! మగాళ్ళ జందెం లాగా రైక చేతులు మరీ భుజాల మీదికి వున్నాయేమిటి —'

'అ అలాగే వుంటాయి.'

'ఏదీ వెనకకి తిరుగూ....'

---- ---- ----

'నీవంతా కనిపిస్తూందే మరీనూ.... ఇదేం పద్ధతో! యిదేం ముస్తాబో.... ఏదీ యిటు చూడు....'

---- ---- ----

'ముఖాన బొట్టు పెట్టుకున్నా సత్యా!'

పెట్టుకున్నాను. అదలాగే వుంటుంది!'

'పసుపు రాసుకున్నట్టు కనబడదే వొంటికి. ముఖం ఏమిటలా వెల వెల లాడుతూంది తల్లీ. పసుపు వొంటికి రాసు కుని స్నానం చేస్తే ఆరోగ్యం ఒకటి. సౌభాగ్య లక్షణమున్నూ.'

'ఇప్పుడు నా సౌభాగ్యానికేమిటి తక్కు వొచ్చింది?'

'మా కన్నయ్య చిరంజీవి. నీ సౌభా గ్యాని కేమీ తక్కువ లేదుగాని అయిన యింటి ఆడదానికి సంప్రదాయం సౌభాగ్య వర్తకం....'

'మెడలో నల్లపూసల కుత్తికంటు కని పించదేమీ? ఇదేమిటీ నిండుగా అంత కొప్పు వుండేది. బీరకాయ పీచులాగా, పిచ్చుక గూడులాగా జుట్టంతా చింపిరి చింపిరిగా అలా వదిలేసే వేమిటి? ఏమిటి ఈ ముస్తాబంతా? '

'పండగపూటా పోనీ పెద్దదానవుకదా అని దండం పెట్టడానికి వస్తే ఊకదంపు ప్రశ్న లేమిటి? ఇంతకీ నా ముస్తాబు నాదీ....కృష్ణా! యిందుకే యిక్కడికి నేను రానన్నాను. కాదు కూడదంటే వొచ్చాను. దండం పెట్టినందుకు యిదంతా దీవనా? దీపావళి దీవన. నా వేషాన్ని ఎంచడానికి యీమె కేముంది అధికారం? ఒంటినిండా యింత పసుపుముద్ద అసిరమ్మ లాగా మెత్తుకుని మొగానికి రాగి చెంబు మూతంత కుంకుమబొట్టు అద్దుకొని చాదస్తపు చెలమమ్మలాగా వుంటే సంప్రదాయమూ సౌభాగ్యమున్నూ? ఇప్పుడు నాకేమి తక్కువ వచ్చింది. మాటాడకుండా ఊరుకుంటా వేమిటి? బెల్లం మొత్తిన రాయిలాగా? చాలురా పోదాం.... చాలురా ఇంకా వుంటే ఏం ప్రశ్నలు వస్తాయో: పండగపూట యీ చీవాట్లూ, ఆక్షేపణలున్నూ. నా బ్రతుకు ఎప్పుడూ వొక్కలాగే వుంది....' అని వెనక్కి తిరిగి వెళ్ళుతూ వుంటుంది.

'అమ్మా! కాలం మారింది. దాన్నిబట్టి పద్ధతులు మారుతూ వుంటాయి. నీ కెందుకీ పరీక్ష?' అని అన్నాడు కృష్ణుడు.

'ఇంతకీ నే నేమన్నానురా కృష్ణా! అయినా మన యింటి కోడళ్ళు యిలా వేష భాషలు మార్చుకుంటే లోకం ఏమంటుంది? దానికి నువ్వు కొమ్ము లిచ్చావు. అంతే. అదలా విరగబడుతూ వుంటుంది. అ రుక్మిణి చూడు. యిలాగే వుంటుందా? పైగా కాలం మారిందని దానివంక నిల్చుని సమర్థిస్తున్నావు.'

'కోపం వద్దమ్మా....ఏదో....'

'ఏదో లేదు ఏమీ లేదు. వెళ్లు....ఇంకా యిక్కడుంటే....అనడానికి నోరు రాదు.'

వెళ్ళుతూ కృష్ణుడనుకుంటాడు మళ్ళీ కిరీటపూజ అవుతుందని అమ్మ అనబోయ వూరుకున్నది—

'కథ కంచికి .... మనం యింటికి.' అన్నాడు గోవిందరావు.

* * *

''బాగానేవుందిగానిది పత్రికకేనా పంపు తావా గోవిందం! అని సాగదీస్తూ అన్నారు శర్మగారు.

'పంపడానికేగా రాసిందీ—' అన్నాడు ధీమాగా అతగాడు.

'పంపు. తరువాత వచ్చే బాణాలు తట్టుకోడానికి సిద్ధంగా వుండు. అంటూ లేచారు శర్మగారు తువ్వాలు దులుపుతూ.

అందరం లేచాం.

'ఏమంటావు స్వామీజీ! అన్నాడు గోవిందరావు. నడుస్తూ.

'ఏమనేది? మన 'పార్కు' రా తల్లి ఎవరు కాతరు చేస్తారు?'అన్నాను నేను. *



## పీడకల

''ఆ ఫీసులో నిద్దరోతున్నావా రాస్కేల్'' అని మాబాస్ అరుస్తున్నట్టు పీడకలొచ్చింది నా నిన్న మధ్యాహ్నం. తీరా లేచి చూద్దునుగదా-నిజంగానే తిడుతున్నాడు దుర్మార్గుడు'' అని వాపోయాడు కుంభ కర్ణుడి జ్ఞాతి.